'ఏఁవంటావురా నువ్వూ?' అని కొండయ రాగవయ నడిగాడు, సుద్దమ్మను కాత్త అసంట వుండమంటా.

'మరి ఆదటరాటం రైటేనంటా?'

'చా యదవా! వలుసంగా సెప్పమంటే?'

'ఓరూ? నేనా? అనే యదవనే అనుకో! మరి నీ పెళ్లాం నుప్పు రాజేసుద్దంట దానికేవఁనాలా?'

'ఎవరూ?'

'నీ పెళ్లాం!'

'నుప్పేంది?'

'గడ్డేసి మమ్మల నుప్పు రాజేసుద్దంటగా?'

'నుప్పంటాడేందే, నూ మాట్టడవేం?' అని సుద్దమ్మ నడిగాడు కొండయ.

'అదేందో నాకెట్ట తెల్సుద్దీ! ఆడ పప్పు రుబ్బుకొచ్చి యీడ గారెలు చేత్తా కూకుంటినీ! తనేవోఁ పచ్చడిబండతో దున్నకుర్రను బాత్తావుండే–'

'నిన్న గారెలు ఓరే సెయిమందీ- వుండూ, నువ్వొండాడా- అయితే– అదిగాదురా, పచ్చడిబండతో బాదిందంట దేనికిరా రాగవులూ?'

'మరి, అదావజాన పద్దాక కుడి ద్దాగి పోతావుంటే యీడ కాపరాలు పీక్కుబోవాల్సిందేనంటా? దాం దుంప దెగిరి సావు మరీ అంత అన్నాయవాఁ!'

'తేరగా ఒత్తావుంటే సేదా?' ఎంటనే అంది రాగమ్మ.

'ఎందుకు సేదవుద్దీ! సూర్లోవుండ పుగాకు పానకం దగినట్టు తాగలా?' అందుకుంది సుద్దమ్మ.

'ఎహె, ఆతలుండూ- మడ్సికి రగిలి సత్తావుంటే!' అని సుద్దమ్మను కొండయ సర్దతా వుండాడు –

'నువ్వూ నీ దున్నకుర్రేనే మా గాబులో వుండ పాయసవంతా పడదాగుతుండారూ!' అని యిప్పి సెప్తావుంది రాగమ్మ-

'ఒసే వుండే మిడతపిల్లే- యీడేందో అగుపియదేం–?' అంటా ఆడకాడే సుట్టూ తిరుగతా వుండాడు రాగవయ–

'మాకు మటుకు లేదెట్టా రుబ్బుడుపత్రం!' పచ్చడి బండకు రాగవయ్య అట్ట తిరుగుతా వుండాడని కొండయ సేయి గుంజుతుండది సుద్దమ్మ–

'ఈడ దున్న కుర్రేదే?' అంటా సుద్దమ్మ సెయి యిడిపిచ్చుకుంటా వుండాడు కొండయ–

